ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



తూర్పుగోదావరి
16
శనివారం 2 మార్చి 2019

## ముగ్గురికి పీహెచ్‌డీలు

జేఎన్టీయూకే, మార్చి 1: పరిశీలకుల బృందం సిఫార్సుల మేరకు సీహెచ్.శాంతన్‌కుమార్, ఎం.రవీంద్ర నాథ్‌ఠాగూర్, డి.శ్రీలత చేసిన సిద్ధాంతవ్యాసాలకు పీహె చ్‌డీలుగా జేఎన్టీయూకే ఆమోదముద్ర లభించినట్లు వర్సిటీ పీఆర్వో వీవీ సుబ్బారావు తెలిపారు. శాంతన్‌కు మార్‌కు డాక్టర్ ఆఫ్‌ఫిలాసఫీ అవార్డు ఈఈఈలో, రవీంద్రనాథ్‌ఠాగూర్‌కు ఈసీఈలో, శ్రీలతకు ఈఈఈ విభాగంలో పీహెచ్‌డీలు లభించాయన్నారు. శాంతన్‌కు మార్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని భారత్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, రవీంద్రనాథ్‌ఠాగూర్, శ్రీలత గుంటూరు జిల్లా నంబూ రులోని వీవీఐటీలో అసోసియేట్ ప్రొఫెసర్లగా విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు.

సాక్షి 24/7
తూర్పుగోదావరి
శనివారం 2-3-2019
EAST GODAVARI
గరిష్ఠం 34.0° / కనిష్ఠం 23.0°

## ముగ్గురికి డాక్టరేట్లు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): జేఎన్‌టీయూకే శుక్రవారం ముగ్గురు ప్రొఫెసర్లకు డాక్టరేట్లు ప్రక టించింది. మోడలింగ్ అండ్ అనాలిసిస్ ఆఫ్ సోలార్ ఫొటో వాల్టాయిక్ సిస్టమ్స్ అండర్ డిఫరెంట్ పార్షియల్ షేడింగ్ కండీషన్స్ ఫర్ మ్యాగ్జిమం పవర్ పాయింట్ ట్రాకింగ్ యూజింగ్ మెటాహ్యూరిస్టిక్ అల్గోరిథమ్స్ అంశంపై సిద్ధాంత వ్యాసం ప్రొఫెసర్ సీహె చ్.శాంతన్‌కుమార్ రచించగా డాక్టరేట్ ప్రక టించారు. జేఎన్‌టీయూకే ఈఈఈ విభాగ ప్రొ ఫెసర్ డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు పర్యవేక్షణలో సమర్పించిన శాంతన్‌కుమార్ హైదరాబాద్ భారత్ ఇన్‌స్టిట్యూట్ కళాశాల ఈఈఈ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గుంటూరు జిల్లా నంబూ రు వాసిరెడ్డి వెంకట్రాది కళాశాలలో ఈఈఈ విభాగ అసోసియేట్ ప్రొ ఫెసర్‌గా ఉన్న డి.శ్రీలత సర్టయిన్ పెర్ఫార్మెన్స్ ఎన్‌హాన్స్‌మెంట్ యాస్పెక్ట్స్ ఆఫ్ పవర్‌సిస్టమ్ విత్ ఆప్టిమల్ యూనిఫైడ్ అంశంపై సిద్ధాంత వ్యాసం రచించారు. జేఎన్‌టీయూకే ఈఈఈ ప్రొ ఫెసర్ డాక్టర్ శివనాగరాజు పర్యవేక్షణలో సిద్ధాంత వ్యాసం రచించారు. ఆటోమేటెడ్ ఫీచర్ ఎక్స్‌ట్రాక్షన్ ఫ్రం రెటినాల్ ఇమేజస్ టూ యాసె స్ రెటినోపతి అంశంపై సిద్ధాంత వ్యాసం రచించిన వాసిరెడ్డి వెంకట్రాది కళాశాల ఈసీఈ అసోషియేట్ ప్రొఫెసర్ ఎం.రవీంద్రనాథ్ ఠాగూ ర్‌కు డాక్టరేట్ ప్రకటించారు. సిద్ధాంత వ్యాసం జేఎన్‌టీయూకే మాజీ ఇన్‌చార్జి వీసీ పి.ప్రభాకర రావు, బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ ప్రొఫెసర్ డాక్టర్ ఇ.వి.కృష్ణారావు పర్యవేక్షణలో సమ ర్పించారు.



సీహెచ్.శాంతన్‌కుమార్



డి.శ్రీలత



ఎం.రవీంద్రనాథ్ ఠాగూర్